విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

ఆదివారం 20 అక్టోబరు 2024 8 పేజీలు

నష్టపోయిన రైతులను ఆదుకుంటాం: మంత్రి

విశాలాంధ్ర-పొదిలి : ఇటీవల కురిసిన వర్షాలకు పంట నష్టపోయిన రైతులను అన్నివిధాల ఆదుకుంటామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ, సచివాలయాలు మరియు వాలంటీర్ల శాఖా మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి చెప్పారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. శనివారం పొదిలి మండలం కొండాయపాలెం, తాళ్లూరు మండలం రామభద్రాపురం, మాధవవరం గ్రామాలలో జిల్లా కలెక్టరు శ్రీమతి ఏ.తమీమ్ అన్సారియాతో కలిసి ఆయన పర్యటించారు. పొదిలిలో స్థానిక శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి, తాళ్లూరులో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి నష్టపోయిన రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అకాల వర్షాలకు 17 మండలాలు ప్రభావితమ య్యాయన్నారు. ముఖ్యంగా పశ్చిమ ప్రాంత రైతులు బాగా నష్టపోయారన్నారు. జొన్న, సజ్జ, అలసందలు, పత్తి, వరి, మినుము పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. అదే విధంగా ఉద్యాన పంటలైన బొప్పాయి, కొంత మేర పొగాకుకు కూడా నష్టం జరిగిందన్నారు. ఈ అకాల వర్షాల వలన జిల్లాలో సుమారు రూ. 300 నుంచి 400 కోట్ల మేర నష్టం వాటిల్లిందని మంత్రి చెప్పారు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇప్పించడంతోపాటు - మిగతా 2 లో

గ్రామాభివృద్ధే కూటమి లక్ష్యం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వం లక్ష్మని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని గొట్లగట్టు, పెదారికట్ల, సిద్దవరం, గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో 15 కోట్ల నిధులతో సిసి రోడ్లు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం పల్లెల అభివృద్ధి పట్టించుకోలేదని, ఎద్దేవా చేశారు. మా నాయకుడు ముఖ్యమంత్రి - మిగతా 2 లో

స్నేహ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఎంపీ సందర్శన

విశాలాంధ్ర-ఒంగోలు : ఇటీవల ఒంగోలులో నూతనంగా ప్రారంభించిన స్నేహ సూపర్ స్పెషాలిటీ హాస్పిటలను ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా హాస్పిటల్‌లోని అనేక విభాగాలను డాక్టర్ శరత్ మల్లిపెద్ది ,మల్లిపెద్ది వి. కృష్ణయ్య,డాక్టర్ సాయి స్నేహ యడ్లపల్లి ఎంపీకీ చూపించారు.

సబ్‌జైల్ తనిఖీ

వివరాలు 2 లో.

మూడు గంటలే ఉద్యోగం?

- రేపల్లే ప్రభుత్వాధికారుల తీరు
- స్థానికంగా నివాసం ఉండని అధికారులు.. ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- ఉదయం 11 గంటలకు రాక ..
- సాయంత్రం 3 గంటలకు తిరుగు ప్రయాణం
- స్థానికంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరిక

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె - వేమూరు నియోజకవర్గాలకు కేంద్ర బిందువుగా ప్రధాన కేంద్రంగా ఉన్న రేపల్లె డివిజన్‌లో పనిచేస్తున్న అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు, ప్రభుత్వ ఉద్యోగులకు స్థానికత వర్తించదా అని ప్రజలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు. రేపల్లె రెవెన్యూ డివిజన్, రేపల్లె పట్టణంలో కేంద్ర బిందువుగా ప్రభుత్వ అధికారులు విధులు నిర్వహిస్తున్నారు. రేపల్లె పట్టణంలోని తాలూకా ఆఫీస్ ప్రాంగణంలో సుమారు 15 నుంచి 18 ప్రభుత్వ కార్యాలయాలున్నాయి. రెవెన్యూ డివిజన్ ఏర్పడి సుమారు మూడు సంవత్సరాలు దాటింది. అయితే ఇప్పటి వరకు అద్దె భవనాల్లోనే రెవెన్యూ డివిజనల్, పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయాలు పనిచేస్తున్నాయి. పట్టణంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు రేపల్లె పట్టణంలో స్థానికంగా ఉండకుండా గుంటూరు, తెనాలి, బాపట్ల, పొన్నూరు, నరసరావుపేట, విజయవాడ వంటి ప్రాంతాల నుంచి బస్సులలోను, రైళ్లలోనూ, ద్విచక్ర వాహనాలపై, కారులోనూ రేపల్లె వచ్చి సంబంధిత శాఖ అధికారులు, ఉద్యోగులు అతి కష్టం మీద విధులు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు విధించిన విధివిధానాలలో ప్రతి ప్రభుత్వ అధికారి, సంబంధిత కార్యాలయాల్లో పనిచేస్తున్న సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, సూపరింటెండ్ ఇతర కేటగిరీల సిబ్బంది, ఉద్యోగులు స్థానికంగా రేపల్లెలోనే ఉండి విధులు నిర్వహించాల్సి ఉంది. అయితే సకల సౌకర్యాలు, రేపల్లెలో పట్టణంలో ఉన్నప్పటికీ ప్రభుత్వ అధికారులు ఉద్యోగులు, సిబ్బంది, దూరప్రాంతాల నుంచి రేపల్లె వచ్చి విధులు నిర్వహించటంలో లోప భూయిష్టంగా ఉందని రేపల్లె, వేమూరు - మిగతా 2 లో

ఆదుకుంటాం : మంత్రి

(మొదటిపేజీ తరువాయి)

బ్యాంకులు ఇచ్చిన రుణాలను తిరిగి చెల్లించే విషయంలో రీషెడ్యూల్ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. కౌలు రైతులనుఆదుకునేందుకు చట్టం తీసుకువస్తామన్నారు. రైతులకు ప్రభుత్వం అన్నివిధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి రైతులకు పంటల ఇన్సూరెన్స్, నష్టపరిహారం సత్వరమే అందేలా చూస్తామన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 3749 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయని, 3231 మంది రైతులు నష్టపోయినట్లు వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమిక అంచనాలు వేశారన్నారు. వాటితోపాటు 560 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతినట్లు ఆమె చెప్పారు. ఈ మేరకు పంట నష్టం ప్రాథమిక అంచనాలను ప్రభుత్వానికి పంపించామన్నారు. పంటలు చాలామేరకు దెబ్బతిన్నాయని, రైతులకు ప్రభుత్వపరంగా అందవలసిన సహాయాన్ని త్వరగా అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షాలకు మార్కాపురం నియోజకవర్గంలో పొదిలి, కొనకనమిట్ల, తర్లుపాడు, మార్కాపురం మండలాలలో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, రైతులు భారీగా నష్టపోయి అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయాన్ని మంత్రి, జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకువెళ్లానన్నారు. తక్షణమే వారు స్పందించి స్వయంగా దెబ్బతిన్న పంటల పరిశీలనకు వచ్చారన్నారు. ముఖ్యంగా సజ్జ, పొగాకు పంట రైతులు తీవ్రంగా నష్టపోయారని, సదరు విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఇన్సూరెన్స్ మరియు నష్టపరిహారం అందేలా చూస్తామని మంత్రి హామీ ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా వారి వెంట కనిగిరి, ఒంగోలు ఆర్.డి.ఓ.లు. కేశవర్ధన్ రెడ్డి, లక్ష్మీ ప్రసన్న, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, ఉద్యానశాఖ అధికారి గోపీచంద్, మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగం?

(మొదటిపేజీ తరువాయి)

నియోజకవర్గ ప్రజలు విమర్శిస్తున్నారు. ఆ రైలు సకాలంలో వస్తేనే విధులకు హాజరు, ఆ బస్సు వస్తేనే నిర్వహణ అధికారుల కారు ఆగిపోతే ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహించే వారే కనిపించరు. బహుదూరపు గ్రామాల నుండి ఆయా కార్యాలయాల పనుల మీద వస్తున్న గ్రామీణులు అధికారుల కోసం, ఉద్యోగుల కోసం ఎదురు చూసి చూసి అలసిపోయి మధ్యాహ్న సమయానికి కార్యాలయంలో ఉన్న జవాన్ సార్ రావటం లేదు, సిబ్బంది రాలేదు రేపురా అని చెప్పటంతో కార్యాలయాల పనుల మీద వచ్చిన ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యేలు, మంత్రులకు కలుగజేసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. సాయంత్రం మూడు గంటలు మించగానే రేపల్లెలో మూడు 20 నిమిషాలకు రైలు బండి బయలు దేరుతుంది. ఐదు గంటల వరకు ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేయాల్సిన సమయాన్ని పక్కన పెట్టి బ్యాగు సర్దుకుని కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు వారి వారి గమ్యస్థానాలకై పరుగులు తీస్తున్నారు. దీంతో స్థానిక ప్రజలు బాధలు ఎవరికి చెప్పాలో అర్థంకాక వాపోతున్నారు. పట్టణం అభివృద్ధి చెందాలంటే స్థానికంగా ఉండి. ప్రజలకు, ప్రభుత్వానికి ఆదాయం పెరగాలన్న, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా ప్రభుత్వానికి సేవలు చేసిననాడే అభివృద్ధి సాధ్యపడుతుందని రేపల్లె, వేమూరు నియోజకవర్గ ప్రజలు ప్రభుత్వ అధికారులకు ఉద్యోగులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

గ్రామాభివృద్ధే కూటమి లక్ష్యం : అశోక రెడ్డి

విశాలాంధ్ర-కొమరోలు : మండల కేంద్రమైన కొమరోలులో రూ.80 లక్షల తో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన గిద్దలూరు శాసనసభ్యులు ముత్తమల అశోక్‌రెడ్డి. గ్రామాలను అభివృద్ధి చేయడమే ఎన్డీఏ కూటమి యొక్క ముఖ్య లక్ష్యమని అశోక్‌రెడ్డి అన్నారు. పల్లె పండుగ ప్రగతికి అండగా పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా కొమరోలు గ్రామంలో పాల్గొన్న శాసనసభ్యులు అశోక్‌రెడ్డి గ్రామంలో రూ.80 లక్షలతో సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రగతిని సాధించినప్పుడే పల్లెల్లో పండుగ అని ఆ దిశగా గ్రామాల్లో అన్ని సదుపాయాలను కల్పించేందుకు పేద ప్రజలకు మేలు చేసేందుకు ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు పాలన సాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మస్తాన్‌వలి డి సుబ్బారెడ్డి పంచాయతీరాజ్ ఏఈ వీరయ్య డిప్యూటీ తహసీల్దార్ వెంకటయ్య, మండల టీడీపీ నాయకులు మాజీ ఎంపీటీసీ మొత్తముల సంజీవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బొనేని వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి విద్యాల తిరుమలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సబ్‌జైల్ తనిఖీ

విశాలాంధ్ర-గిద్దలూరు : జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ. భారతి గిద్దలూరులోని సబ్ జైలును శనివారం ఆకస్మికముగా తనిఖీ చేశారు. విచారణలో ఉన్న ఖైదీలకు అందుతున్న సదుపాయాలను, వసతులను పరిశీలించారు. వారి మీద ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షణికావేశంలో నేరాలకు పాల్పడవద్దని హితబోధ చేశారు. మీరు జైల్ లో ఉండుట వల్ల మీ కుటుంబ సభ్యులు ఎంతో మనోవేదన చెందుతున్నారన్నారు. ఆవేశాలకు లోను కావద్దని తెలియ జేశారు. ప్రైవేట్‌గా లాయర్లు పెట్టుకునే స్తోమత లేని వారికి ఉచితంగా న్యాయవాదిని అందజేస్తామన్నారు. న్యాయ సేవాధికార సంస్థ చట్టము, బెయిల్స్ గురించి తెలియజేశారు. స్టోర్ రూమ్ ను పరిశీలించి వేరుశనగ పప్పులు, ధనియాలు, పసుపు నాణ్యతగా లేదని అన్నారు. విచారణ ఖైదీలకు మంచి నాణ్యత గల ఆహారాన్ని అందించాలన్నారు. లీగల్ ఎయిడ్ లాయర్లకు కేసులపై అవగాహన కల్పించారు. కార్యక్రమాలలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి. మేరీ సారా దానమ్మ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ. ఓంకార్ ,జైల్ సూపరింటెండ్ లింగా రెడ్డి, లీగల్ ఎయిడ్ లాయర్లు కే రవి ప్రకాష్ బాబు, ఎం. పిచ్చయ్య యాదవ్, యస్ కె. ఫాజిల్, మరియు న్యాయవాదులు కే. జనార్ధన్ రాజు ,ఎమ్మెస్. రైడర్ బాబు, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూదన్ రావు పాల్గొన్నారు. అలాగే గిద్దలూరు సందర్శనలో భాగంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి హైకోర్టు వారి ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మరియు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు అందుతున్న ఆహారాన్ని పరిశీలించారు . ఆహారాన్ని నాణ్యంగా సరైన సమయంలో అందించాలన్నారు. విద్యార్థులకు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 15100 గురించి వివరించారు. వారికి ఏమైనా న్యాయపరమైన సమస్యలు ఉన్నచో టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలన్నారు. ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. క్రమశిక్షణతో చదువుకుని మంచి భవిష్యత్తును ఏర్పరుచు కోవాలని తెలియజేశారు . టోల్ ఫ్రీ నెంబర్ కరపత్రాలను పాఠశాలలో అంటించమని ప్రధానోపాధ్యా యులకు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా ధానమ్మ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి. ఏ.ఓంకార్ ప్రధానోపాధ్యా యులు నాగభూషణ్ రెడ్డి, అనురాధ ఉపాధ్యాయులు, విద్యార్థినులు విద్యార్థులు పాల్గొన్నారు. పిఆర్ కాలనీలోని ఎంపీపీ స్కూల్ నందు మధ్యాహ్న భోజన పథకము మెనూ ప్రకారం అందిసు _న్నారా లేదా అని న్యాయవాది కే .రవి ప్రకాష్ బాబు పరిశీలించారు.

అబద్ధాల ప్రచారం మానుకోవాలి : ప్రసాద్

విశాలాంధ్ర-పుల్లలచెరువు : శు క్రవారం తాటిపర్తి చంద్రశేఖర్ నిర్వహించిన మీడియా సమావేశంలో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వంపై అలాగే తమ నాయకుల పై అబద్ధాల ప్రచారాలు ఇప్పటికైనా మానుకోవాలని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కు పుల్లలచెరువు మండల టీడీపీ అధ్యక్షులు పయ్యావుల ప్రసాద్ హితవు పలికారు. నియోజకవర్గంలో వందల మంది ఉద్యోగులకి బదిలీలు జరిగాయి. ఏ ఒక్కరి దగ్గర మా ఇంచార్జీ ఎరిక్షన్ బాబు డబ్బు తీసుకున్నట్లు నిరూపించగలరా, నీతి నిజాయితీకి కట్టుబడి ఉండే నాయకుడు మా ఇంచార్జ్ అని ఆయన అన్నారు. నియోజకవర్గంలో వైసీపీ హయాంలో మీ వైసీపీ నాయకులు చేసిన ఘనకార్యాల పై చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. కావాలనే మా నాయకుడి పై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ ని విమర్శించే స్థాయి నీది కాదని, నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని మండిపడ్డారు. నియోజకవర్గ సమస్యల పై మాట్లాడటం చేతకాదు కానీ బురద రాజకీయం చేయడం మాత్రమే మీకు తెలుసన్నారు. ఇప్పటికైనా మీ వైసీపీ నాయకులు దోచుకున్న దానిపై దృష్టి పెట్టాలని లేకపోతే రాబోవు రోజులలో ప్రజలే మీకు బుద్ధి చెబుతారని తెలిపారు.

టి కృష్ణ వర్ధంతి వాయిదా

విశాలాంధ్ర-ఒంగోలు : ఈ నెల 20న టీ. కృష్ణ 38 వర్ధంతి కార్యక్రమాలు అకాల వర్షాల కారణంగా వాయిదా వేయడం జరి గింది. ఈ కార్యక్రమంలో పాటల పోటీలు, సభ కార్యక్రమాలు వాయిదా చేస్తున్నట్లు కమిటీ సభ్యు లు తెలిపారు. త్వరలో తదుపరి తేదీని పరిశీలించి మరల తెలియ జేస్తామని సీపీఐ సీనియర్ నాయ కులు ఉప్పుటూరి ప్రకాశరావు ఒక పత్రిక ప్రకటనలో తెలియజేశారు.

ఎంపీని కలిసిన మైనింగ్ అధికారులు

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలులోని మాగుంట కార్యాల యంలో పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ని మైనింగ్ అధికారులు మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఈసందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ మైన్స్ అండ్ జియాలజీ రాజశేఖర్, అసిస్టెంట్ జియాలజిస్ట్ వర్మ, టెక్నికల్ అసిస్టెంట్ సురేష్ బాబు తదితరులు ఎంపీని ఘనంగా సత్కరించారు.

నూతన గృహ ప్రవేశంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని ముండ్లపాడు పంచా యతీలోని బురుజుపల్లె గ్రామంలో అరిగెల వీర నారాయణ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఎమ్మెల్యే ఆశీర్వాదం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండల కేంద్రమైన దోర్నాలలో బొచ్చు విజయభాస్కర్‌రెడ్డి కుమార్తె రాజ్యలక్ష్మి అరుణ్‌రెడ్డిలకు జరగను న్న వివాహ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధువును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమం పలువురు ముఖ్య నాయ కులు, ప్రముఖులు పాల్గొన్నారు.

కూటమి లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకుడు లోకేష్ బాబు ఆధ్వర్యంలో గ్రామాల అభివృద్ధికి గ్రామాల్లోని పారిశుద్ధ్య చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గత వారం రోజులు కురుస్తున్న ముసురు వర్షాలకు నియోజకవర్గంలోని పొదిలి, కొనకనమిట్ల మార్కాపురం మండలాల్లో పంటలు దెబ్బతిన్న పంటలను అంచనా వేయించి సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారం పంటల భీమా మంజూరుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధ్యక్షుడు ఎం బాబురావు మాజీ ఏఎంసీ చైర్మన్ చప్పిడి రామలింగయ్య, గొట్లగట్టు సర్పంచి పెరికే సుకుదేవ్, టిడిపి నాయ కులు పరిటాల సుబ్బయ్య, వరికూటి వెంకటరామిరెడ్డి, ఏదుబాటి వెంకట లక్ష్మీనారాయణ చౌదరి ,మువ్వా కాటమరాజు ,కృష్ణారెడ్డి కిలారి బొంతయ్య ,వల్లూరి బ్రహ్మయ్య ఎంపీడీవో ఈశ్వరమ్మ, పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసులు రెడ్డి, ఈవో పి ఆర్ డి శ్రీదేవి, వెలుగు ఏపీఎం సుధాకర్ రావు, ఆయా గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

డిజిటల్ టెక్నాలజీ ప్రతి ఉపాధ్యాయుడికి అవసరం: ఎంఈవో

విశాలాంధ్ర-రాచర్ల : యాప్‌ల అప్లోడ్ గురించి ప్రధానోపాధ్యాయులు అందరూ తెలుసుకోవాలని మండల ఎంఈఓ గిరిధర్ శర్మ అన్నారు. ఎంఆర్సి భవనంలో శనివారం ఆయన మండలంలోని అన్ని ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పాటు గురుకుల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కేజీబీవీ ప్రత్యేక అధికారిని ఎంఈఓ కార్యాలయ ఎమ్మార్పీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. యుడైస్ అప్డేట్ గురించి 9, 10 తరగతి విద్యార్థుల యాప్ ఏ ఆర్ నెంబర్ గురించి వాటిని ఎలా కేటాయించాలో ఎలా అప్లోడ్ చేయాలో వివరించారు. వీరగాథ ప్రశస్తయాగ్ టీచర్స్ , స్టూడెంట్స్ అటెండెన్స్ సక్రమంగా వేయాలని అన్నారు. బడి మానివేసిన పిల్లలు వివరాలు తదితర విషయాల గురించి చర్చించారు.మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉన్నత గురుకుల, మోడల్ కస్తూర్బా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎంఆర్పీలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

సీసీ రోడ్లకు శంకుస్థాపన

విశాలాంధ్ర-తర్లుపాడు : మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక ముదిరాజ్ కాలనీలో రూ.36 లక్షలకు, కోటలో పది లక్షలకు సీసీ రోడ్ల నిర్మాణానికి ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, గ్రామ సర్పంచ్ పల్లె పోగు వరాలు, ఎంపీడీవో ఎంకే చక్రపాణి ప్రసాద్, టిడిపి నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఎన్ఆర్జిఎస్ నిధులతో తర్లుపాడులో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ పనులను సంబంధిత కాంట్రాక్టర్లు సకాలంలో త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎంకే చక్రపాణి ప్రసాద్, ఎంపిటిసి వి. అంకమ్మ, గ్రామపంచాయతీ సెక్రటరీ సుధాకర్, టిడిపి నాయకులు ఈర్ల వెంకటయ్య, కోలగట్ల కాశీశ్వర రెడ్డి, కాలంగి శ్రీనివాసులు, జి సుబ్బయ్య, ఈర్ల కాశయ్య పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులు వినూత్న నిరసన

విశాలాంధ్ర-మార్కాపురం : అక్రమంగా తొలగించిన మున్సిపల్ కార్మికులను విధులకు తీసుకోవాలని కోరుతూ స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఏపీ మున్సిపల్‌వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, సిఐటియు ఆధ్వర్యంలో శనివారం జరిగిన రిలే దీక్షల్లో భాగంగా చెవిలో పువ్వు పెట్టుకుని కార్మికులు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి డి కె యం రఫీ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల పట్ల అధికారుల మొండి వైఖరి విడనాడాలని, తొలగించిన కార్మికులను వెంటనే విధులలోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయ వేధింపులతో కార్మికులను బలి చేయొద్దని, అధికారులు చట్టబద్ధంగా తమ విధులు నిర్వహించాలని, నియమ నిబంధనలను అనుగుణంగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కె సుబ్బరాయుడు, రమణ, యూసుఫ్, పి శ్రీను, సలాం, సుబ్బారెడ్డి, షేక్ షబ్బీర్, ఎస్.కె ఇమాంసా, నాగేంద్ర వెంకటయ్య, నాగయ్య, మరియదాసు పాల్గొన్నారు.

గాలివానకు లేచిపోయిన రేకులు

విశాలాంధ్ర-మద్దిపాడు : ఇటీవల తుపాన్ వలన కురిసిన వర్షానికి గాలికి ఇంటి పైన రేకులు లేచిపోయి ఇల్లు కూలిపోయిన సంఘటన జువ్విగుంట గ్రామంలో జరిగింది. బాధితులు తెలిపిన వివరాల మేరకు మద్దిపూడి మండలంలోని జువ్విగుంట పంచాయతీలోని కృష్ణభజిజ కాలనీకి చెందిన పసుపులేటి బ్రహ్మానందం యోగమ్మలు రేకుల ఇంట్లో నివసిస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షానికి ఇంటి మీద రేకులు లేచిపోవడంతో నివాసం ఉండేందుకు వీలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. బ్రహ్మానందం,యోగమ్మ లు ప్రతిరోజు గ్రామాలలో సిల్వర్ సామాన్లు గాజులు ప్లాస్టిక్ సామాన్లు తిరిగి అమ్ముకుని కుటుంబ పోషణ చేసుకుంటున్నారు. వచ్చే అరకొర సంపాదనతో కుటుంబ జీవనం సాగేదే కష్టంగా ఉన్న తరుణంలో ప్రకృతి వైపరీత్యం కారణంగా సూచన తుపాన్ వర్షానికి ఉన్న ఇంటికి పైకప్పు రేకులు లేచిపోయి ఇబ్బందులకు గురి చేశాయి. సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వం నుంచి పక్కా గృహం నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని, తాత్కాలిక జీవనభృతి కల్పించాలని కోరారు.

రాష్ట్రాన్ని పురోగతివైపు నడిపించేందుకు సీఎం కృషి: లక్ష్మి

విశాలాంధ్ర-ముండ్లమూరు : వైసీపీ పాలనలో అధోగతి పాలైన రాష్ట్రాన్ని పురోభివృద్ధి వైపు నడిపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని దర్శి నియోజకవర్గ కూటమి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. మండలంలోని శంకరాపురం, నూజిల్లపల్లి, మారెళ్ళ, జమ్మలమడక, పూరిమిట్ల, గ్రామాలలో శనివారం పల్లె పండుగ కార్యక్రమాలలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదేళ్లలో రాష్ట్రాన్ని వైసిపి సర్వనాశనం చేసిందన్నారు. మరల రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించేందుకు సమిష్టిగా పని చేద్దామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఆయన స్ఫూర్తితో మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు మనమందరం కలిసికట్టుగా పని చేద్దామన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధికి గ్రామ వారోత్సవాల పేరుతో పల్లె పండుగను నిర్వహిస్తూ గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించి డ్రైనేజీలు, సిమెంట్ రోడ్లు, ఏర్పాటు చేస్తున్నామన్నారు. గ్రామాలలో అభివృద్ధి పనులు నాణ్యత గా ఉండేలా చేస్తామన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామన్నారు. దర్శిపట్నంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తున్నామని, దీపావళి కానుకగా ఉచిత గ్యాస్ సిలిండర్, ప్రతి ఒక్కరికి ఉపాధి ఉద్యోగ అవకాశాల కల్పనే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. భూ సమస్యల పరిష్కారానికి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని అన్నారు. తాళ్లూరు, ముండ్లమూరు మండలాల్లో వాగులపై ఉన్న లో లెవెల్ బ్రిడ్జిలు ఉండడం వల్ల ప్రజలకు, రైతులకు, వాహన రాకపోకలకు అనేక ఇబ్బందికరంగా మారిందని, వెంటనే బ్రిడ్జిలు ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. దొనకొండ లో వలసలు నివారించడానికి పారిశ్రామిక వాడ పనులు తిరిగి ప్రారంభమయ్యే విధంగా ముఖ్యమంత్రితో మాట్లాడుతానన్నారు. రైతులకు డ్రిప్పులు అందిస్తున్నాం, పాడి రైతులకు 90 శాతంరాయితీతో షెడ్లు నిర్మిస్తున్నాం, చేనేత వస్త్రాలకు జీఎస్టీ ఎత్తివేయాలని కేంద్రాన్ని కోరుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్ జనార్ధన్, పంచాయతీరాజ్ ఏఈ ఎం వెంకటేశ్వర్లు, మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, శంకరాపురం గ్రామ సర్పంచ్ కూరపాటి మహేశ్వరి నారాయణస్వామి, మాజీ ఎంపీపీ మండలపు వెంకటరావు, మాజీ జడ్పిటిసి లు వరగాని పౌలు, కొక్కెర నాగరాజు, మాజీ సర్పంచి ఇందూరు పిచ్చిరెడ్డి, దేవినేని కోటేశ్వరరావు(కోటి)టిడిపి క్లస్టర్ సుంకర రాఘవరెడ్డి, ఎంపిటిసి తదితరులు పాల్గొన్నారు.

వైద్యశాల ప్రాంగణం బురదమయం

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు యర్రగొండపాలెం 100 పడకల వైద్యశాల ప్రాంగణం జారుడు బండాల మారింది. ఈ వైద్యశాలను రూ.23 కోట్లతో నిర్మించారు. భవనం ముందు ఉండే ప్రాంగణం చిరుజల్లులు కురిసినా బురదమయంగా మారుతోంది. కొందరు దాతలు ఈ ప్రాంగణంలో మట్టి పోయించినా సమస్య తీర లేదు. ఈ వైద్యశాల పరిస్థితిని అధికారులు జిల్లా కలెక్టరు సైతం విన్నవించారు. స్థానిక టీడీపీచ బీజేపీ నాయకులు దీనిని బాగు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అపరిశుద్దంగా ఉన్న ఈ వైద్యశాల ప్రాంగణంలోకి పందులు, కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. దీంతో ప్రాంగణమంతా దుర్వాసన వెదజల్లుతుంటుంది. ఉన్న జబ్బులకు తోడు రోగులకు కొత్త జబ్బులు సోకే ప్రమాదం ఏర్పడింది. ఈ పరిస్థితిని మార్కాపురం సబ్ కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. స్థానిక బీజేపీ నాయకులు ఏనుముల నాగేశ్వరావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ప్రాంగణ మొత్తం తిరిగి అక్కడి వైద్యశాల ఇన్చార్జి డాక్టర్ యదిద్యాతో మాట్లాడారు. పరిస్థితి వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ దృష్టికి తీసుకెళ్లేందుకు బీజేపీ నాయకులు ప్రయత్నిస్తున్నారు. పట్టణంలోని పలు బజార్లలోని రహదారులు చిత్తడి గా మారి పాదచారులు జారిపడే పరిస్థితి ఏర్పడింది. వర్షం వస్తే నడవడానికి కూడా కష్టంగా ఉందని తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

నిమ్జ్ ప్రాంతం పరిశీలన

విశాలాంధ్ర-పామూరు : రిటైర్డ్ కల్నల్ జయరావుతో కలిసి కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి నిమ్జ్ ప్రాంతమును శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ నిమ్జ్ ప్రాంతంను అభివృద్ధి పరచి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యముతో కృషి చేస్తున్నామన్నారు. డిఫెన్స్ కారిడార్ ఏర్పాటుకు జయరావు, కందుకూరు మాజీ శాసనసభ్యులు దివి శివరాము కలసి పరిశీలించడం జరిగిందన్నారు. జయరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి మరిన్ని పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తీవ్ర కృషి చేస్తున్నారని అన్నారు. డిఫెన్స్ టెక్నాలజీ ఈ ప్రాంత అభివృద్ధి కి దోహదపడగలదన్నారు. గతంలోనే ఈ ప్రాంతంను నింజ్‌కు కేటాయించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బొల్లా నరసింహారావు, ఇర్రి కోటిరెడ్డి, సయ్యద్ అమీర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుద్ధ్యం సక్రమంగా నిర్వహించాలి : ఎంపీడీవో

విశాలాంధ్ర-కొండపి : మండలంలోని అన్ని పంచాయతీల్లో పారిశుద్ధ్యం సక్రమంగా నిర్వహించాలని మండల ఎంపీడీవో బి రామాంజనేయులు సూచించారు. స్థానిక మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో శనివారం ఎంపీడీవో బొజ్జనపల్లి రామాంజనేయులు శానిటేషన్ అంశం మీద పంచాయతీ కార్యదర్శులకు వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కురిసిన వర్షాలకు అన్ని గ్రామాల్లో చెత్త చెదారం నుండి దోమల వ్యాప్తి విపరీతంగా ఉంటుందన్నారు. పారిశుధ్యం సక్రమంగా నిర్వహించి సీజన్ వ్యాధులు ప్రబలకుండా తగిన కృషి చేయాలి అన్నారు. ఎస్ డబ్ల్యూ పిసి షెడ్లు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో యుడిఆర్డి మువ్వ అంజలీదేవి, ఏవో పులిపాటి రామకృష్ణ, కార్యదర్శులు వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

విశాలాంధ్ర-కొమరోలు : జిల్లాలో చెడ్డి గ్యాంగ్ కదలికలు ఉన్నట్లు తెలుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ రాత్రి సమయాలలో అప్రమత్తంగా ఉండాలని కొమరోలు ఎస్ఐ వెంకటేశ్వర్ల నాయక్ ప్రజలకు సూచించారు. ముఖ్యంగా హసినాపురం నుంచి దద్దవాడ వరకు నేషనల్ హైవేలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా కొత్తవారు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

వైద్యాధికారిపై అసభ్య పదజాలం మాట్లాడడం సరికాదు

విశాలాంధ్ర-తాళ్లూరు : కొత్త పట్నం వైద్యాధికారిణిపై సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీ వెంకటరావు అసభ్య పదజాలం ఉపయోగించి దురుసుగా మాట్లాడంపై ఆంధ్ర ప్రదేశ్ ప్రాథమిక వైద్యాధికారులు సంఘం తీవ్రంగా ఖండించింది. సంఘ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రాహుల్, డాక్టర్ ఖాదర్ మస్తాన్ బి లు మాట్లాడుతూ నిత్యం ప్రజలకు సేవ చేసే వైద్యులపై దూషణలకు దిగటం తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలిపారు. చర్యను వైద్యులందరూ ముక్త కంఠంతో ఖండించాలని, సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

గ్రామాభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు టీడీపీ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్, రాష్ట్ర టిఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్‌రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని నల్లగుంట్ల గ్రామంలో సిమెంట్ రోడ్లకు భూమి పూజ నిర్వహించారు. రూ.10 లక్షల నిధులతో సిమెంట్ రోడ్ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధి జరగాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగుంట్ల గ్రామానికి చెందిన, సోమేపల్లి శేఖర్, చంటి,షేక్ మంజూర్ భాష, రామకృష్ణయ్య, చెన్నయ్య, వలి,పంచాయతీ కార్యదర్శి రంగయ్య, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం

విశాలాంధ్ర-పిసిపల్లి : అంగన్వాడీ కేంద్రా లలో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకుని తద్వారా బాలింతలు గర్భిణీలు చిన్నారులు ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడపాలని నేరేడుపల్లి సర్పంచ్ మల్లికార్జున అన్నారు. మండలంలోని నేరేడుపల్లి అంగన్వాడీ కేంద్రంలో శనివారం మునగాకు దినోత్సవం అంగన్వాడీ కార్యకర్త రమణమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ సర్పంచ్ సచివాలయ సిబ్బంది బాలింతలు గర్భవతులు చిన్నారులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

మునగాకులో పోషకాలు ఎక్కువ

విశాలాంధ్ర-పామూరు : ఆకుకూరలలో పోషక విలువలు ఎక్కువ అని ఐసిడిఎస్ పామూరు, వగ్గంపల్లి సూపర్వైజర్స్ గోళ్ళ పద్మజ, ఎం వి ఎస్ పార్వతిలు అన్నారు. వగ్గంపల్లి ఎస్టీ అంగన్వాడీ కేంద్రం, మండల కేంద్రమైన పామూరులోని సచివాలయాల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో మునగాకు వలన ప్రయోజనాలు పై అవగాహన సదస్సులు నిర్వహించారు. అంగన్వాడి కార్యకర్తలు మునగాకుతో తయారు చేసిన వంటకాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్స్ మాట్లాడుతూ మునగాకుతో తయారుచేసిన వంటకాలను తినడం ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. వీటిలో ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు, క్యాల్షియం, ఐరన్, సూక్ష్మ పోషకాలు అధికంగా ఉంటాయన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ పెరటిలో మునగ చెట్టును పెంచుకోవాలని అన్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-దొనకొండ: విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని చందవరం గ్రామ పొలాల్లో శనివారం చోటు చేసుకుంది. తెలిసిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన తేలిక నాగార్జున (26) అదే గ్రామంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో వాచ్‌మెన్‌గా పని చేస్తున్నాడు. రైతులు తమ పొలంలోని ట్రాన్స్‌ఫార్మర్ ఎడ్జ్ ఫీజ్ వేయాలని కోరారు. ఎడ్జ్ ఫీజ్ వేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు ఏఈ నాగూర్‌వలి తెలిపారు. ఎస్ఐ విజయ్‌కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలున్నారు. రైతుల సహాయం చేసేందుకు వెళ్లి మృత్యువాత పడటంతో గ్రామం అంతా విషాదం అలుముకుంది.

గృహ నివాసాలు మధ్యం షాపు ఏర్పాటుపై నిరసన

విశాలాంధ్ర-సంతనూతలపాడు : సంతనూతలపాడు ఆర్యవైశ్య పెద్ద బజార్‌లోని పిచ్చియ్య హోటల్ సమీపంలో గల కొల్లి రామకృష్ణారావు తన రేకుల షెడ్డును కొత్తగా ప్రభుత్వం కేటాయించిన మద్యం దుకాణానికి ఇచ్చినందే వలన శనివారం ఎక్సైజ్ శాఖ వారు వచ్చికొలతలు వేస్తుండగా స్థానిక గృహనివాసల మధ్య మద్యం షాపు ఎలా పెడతారు అంటూ నిరసన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో కోదండ రామ స్వామి ఆలయం, సాయిబాబా సత్సంగ కేంద్రం, నాగర్పమ్మ ఆలయం, గ్రంథాలయం, మహిళల ట్యూషన్ సెంటర్ వున్నాయి. దీనివల్ల మహిళలు భక్తులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారనివారు ఆందోళన వ్యక్తం చేసి అనంతరం డిప్యూటీ తహసీల్దార్ ఎన్ మాబు సుభానిని కలిసి ఈ ప్రాంతంలో మద్యం షాపు వద్దని రద్దు చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు ఉమా శంకర్ ఎస్ సుధారాణి. ఎస్ వరలక్ష్మి , ఎస్ కేశవరావు, సిహెచ్ దాయి, ఎస్ మల్లేశ్వరరావు, పి గిరి ఎస్ కొండ రావు, ఎస్ శ్రీనివాసరావు, పి సతీష్, నాళం ప్రసాద్ నిరసన వ్యక్తం చేశారు. గృహా నివాసాలు ఆలయాల మధ్య పెట్టబోయే బ్రాంది షాపును ఎక్సైజ్ శాఖ వారు వెంటనేరద్దు చేయాలని డిమాండ్ చేశారు.

అభివృద్ధి, సంక్షేమమే ఎన్డీఏ కూటమి లక్ష్యం : ఉగ్ర

విశాలాంధ్ర-పామూరు : రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఉన్నారు. శనివారం మండల కేంద్రమైన పామూరు పట్టణం లోని విరాట్ నగర్‌లో రూ.50 లక్షలతో అంతర్గత సిమెంట్ రోడ్లకు ఉగ్ర నరసింహారెడ్డి శంకు స్థాన చేశారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద ఐదు కోట్లతో సిమెంట్ రోడ్లు నిర్మాణమునకు నిధులు మంజూరు చేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పల్లె పండుగ కార్యక్రమంలో అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నా యన్నారు. సూపర్ సిక్స్ పథకాలను ఎన్డీఏ ప్రభుత్వం తప్పకుండా అమలు చేసి తీరుతుందన్నారు. ఉచిత ఇసుకను పకడ్బందీగా అమలు చేయుటకు ముఖ్య మంత్రి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. దీపావళికి ఉచిత సిలిండర్, జనవరిలో తల్లికి వందనం సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేయడం జరుగుతుం దన్నారు. ప్రతిపక్షాలు చేసే దుష్ప్రచారాలను నమ్మవద్ద న్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో బి సురేష్, పంచా యతీ కార్యదర్శి జివి అరవింద, మండల టీడీపీ నాయకులు బొల్లా నరసింహారావు, మాజీ సర్పంచ్‌లు డివి మనోహర్, కావిటి సుబ్బయ్య, సయ్యద్ అమీరు బాబు, ఇరి కోటిరెడ్డి, షేక్ గౌస్ బాషా పాల్గొన్నారు.

గుంతలమయంగా రోడ్డు

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని ముత్తరాసు పాలెం ఆంజనేయస్వామి గుడి వద్ద రోడ్డు దెబ్బతిని ప్రయాణాలకు ఇబ్బందికరంగా మారింది. గతంలో చిన్న చిన్న గుంతలుగావున్న తుపాను ప్రభావంతో వర్షాలు పడటంతో ఆ గోతులు కాస్త పెద్దవై రోడ్డంతా ఛిద్రమై పోయింది. గుంతలలో నీరు చేరి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా కలుగుతోంది. కొందరు చిన్న గుంతలే అని వేగంగా వస్తున్న వాహన చోదకులు ఆ గుంతలను గుర్తించలేకపోతున్నారు. ఒక్కసారిగా గుంతలో దిగి అదుపు చేయలేక ఇబ్బంది పడుతున్నారు.ఈ క్రమంలో ప్రమాదాలకు గురవుతామనే భయం వాహన చోదకుల్లో వ్యక్తమవుతోంది.అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని కోరుతున్నారు.

గ్రామీణ రహదారులకు మహర్దశ :ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లెపండగ కార్యక్రమం ద్వారా గ్రామీణ రహదారులకు మహర్దశ పట్టనుందని ఎమ్మెల్యే బి.ఎన్. విజయ్కుమార్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఉప్పుగుండూరు గ్రామంలో రూ.45 లక్షల వ్యయంతో కొత్తగా సీసీరోడ్ల నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. అనంతరం శిలాఫలకం ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో ఉప్పుగుండూరు గ్రామం అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టిసారించనున్నట్లు తెలిపారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేయడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు తేళ్ల మనోజ్, క్లస్టర్ ఇన్చార్జ్ గుమ్మడి సాయిబాబు, కాకర్ల లక్ష్మీవరప్రసాద్, యూనిట్ ఇన్చార్ కనగాల శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాట్రగడ్డ చంద్రబాబు ఎంపీడీవో నాగలక్ష్మి, తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పెండింగ్ ఈ చలానాను తక్షణమే చెల్లించాలి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : వాహనదారులు తప్పనిసరిగా తమ వాహనాలు సంబంధించి ఈ చలానాలు పెండింగ్ ఉంటే తక్షణమే పేటీయం ద్వారా చెల్లించాలని లేనిపక్షంలో వాహనాలను సీజ్ చేయనున్నట్లు ఎస్సై ఏజెంట్లకు అజయ్ బాబు హెచ్చరించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సెంటర్‌లో శనివారం ఎస్సై అజయ్ బాబు ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాలు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వాహనదారులతో మాట్లాడుతూ పేటీఎంలో ఉంటే ఈ చలానాలను చూసుకొని పేటియం ద్వారానే వాటిని చెల్లించాలని ఆయన కోరారు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రమాదాలు నుండి రక్షణ పొందాలని కోరారు. వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించరాదని ప్రమాదాలకు గురి కాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. చలానా పెండింగ్ ఉంటే వీటిపై కేసులను నమోదు చేయనున్నట్లు హెచ్చరించారు. అదేవిధంగా యువతవాహనాలకు సైలెన్సర్ లను తీసివేసి పెద్ద పెద్ద సౌండ్ లతో నడిపితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగాహెల్మెట్ ధరించి ప్రమాదాలకుగురికాకుండా కుటుంబ సభ్యులతో క్షేమంగా ఇంటికి చేరాలని వారు కోరారు.

ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే భైరవకోన సందర్శన

విశాలాంధ్ర-సీఎస్‌పురం : జిల్లాలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన పర్యాటక కేంద్రమైన శైవ క్షేత్రం భైరవకోనను శనివారం స్థానిక శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, కందుకూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం, రిటైర్డ్ కల్నల్ జయరావుతో కలిసి భైరవకోనను సందర్శించారు. ఈ సందర్భంగా వారు ముందుగా భైరవకోనలో ఉధృతంగా ప్రవహిస్తున్న జలపాతాన్ని సందర్శించి అనంతరం త్రిముఖ దుర్గాంబ అమ్మవారికి కాళభైరవేశ్వరునికి, శివలింగాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలోని పండితులు వారిని దుశ్శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ భైరవకోన దేవస్థానం చైర్మన్ జి వెంకటరామరాజు, అంబవరం సర్పంచి రాజు, టీడీపీ నాయకులు ఇర్రి కోటిరెడ్డి, మన్నేపల్లి కార్తిక్, సంగిశెట్టి సుబ్బారావు, రాజేంద్ర, బొల్లా నరసింహులు, పామూరు మండల మాజీ కో ఆప్షన్ తదితరులు పాల్గొన్నారు.

రెయిన్ కోట్స్ పంపిణీ

విశాలాంధ్ర-కనిగిరి : పురపాలక సంఘం పరిధిలో విధులు నిర్వహించే మున్సిపల్ కార్మికులకు వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని పురపాలక సంఘం కమిషనర్ డానియల్ జోసఫ్ మున్సిపల్ కార్యాలయంలో శనివారము మున్సిపల్ కార్మికులకు రెయిన్ కోట్స్ పంపిణీ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ ఎండనక వాననకా పురపాలకు సంఘం పరిశుభ్రతకు పాటుపడే మున్సిపల్ కార్మికుల ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా వర్షాకాలంలో రెయిన్ కోట్స్‌ను అం దించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్ హెల్త్ ఇన్స్పెక్టర్ చెన్నకేశవులు, సచివా లయం సిబ్బంది మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

నేషనల్ మెడల్ సాధించిన జీ.యోగేష్

విశాలాంధ్ర-సింగరాయకొండ : స్థానిక సింగరాయకొండ మండల పరిధిలోని స్మార్ట్ జన్ గ్లోబల్ స్కూల్ విద్యార్థి జీ.యోగేష్ పాండిచ్చేరిలోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో నిర్వహించిన థర్డ్ ఫ్లోర్ కర్లింగ్ నేషనల్ ఛాంపియన్షిప్‌లో కాంస్య పతకం సాధించినట్లు శనివారం ఒక ప్రకటన లో స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ గీతా రాణి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్న ఈ విద్యార్థి జనవరిలో జమ్మూ కాశ్మీర్లో జరగబోయే నేషనల్ ఛాంపియన్షిప్ కు హాజరవుతున్నట్లు తెలిపారు. .పతకం సాధించిన విద్యార్థి జి.యోగేష్ను వారి తల్లిదండ్రులను ప్రిన్సిపాల్ లలితారావు, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేసినారు.

వైసీపీ కార్యకర్తను పరామర్శించిన దద్దాల

విశాలాంధ్ర-కనిగిరి : అనారోగ్యం విశ్రాంతి తీసుకుంటున్న కనిగిరి మండలం బుడ్డాయిపల్లి గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త మద్దిరాల నాగార్జునరెడ్డిను శనివారం కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పరామర్శించారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మండలం జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు కటికల రత్నం , నాగిరెడ్డిపల్లి సర్పంచ్ స్వర్ణ ఏడుకొండలు రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలను పరిష్కరించండి

– పట్టణాభివృద్ధి సంఘం కార్యదర్శి మోహన్‌రావు

విశాలాంధ్ర-రేపల్లె : రేపల్లె పట్టణంలో రెవెన్యూ డివిజన్ ఏర్పడినప్పటి నుండి నేటి వరకు విద్యుత్ ఇంజనీర్ కార్యాలయం, విద్యుత్ రెవెన్యూ కార్యాల యం ఏర్పాటు చేయకపోవడం శోచనీయమని రేపల్లె పట్టణాభివృద్ధి సంఘం కార్యదర్శి సీవీ మోహన్‌రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని మాసాల నుండి రేపల్లె విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని రేపల్లె రూరల్ అసిస్టెంట్ ఇంజనీర్, సబ్ ఇంజనీర్ భట్టిప్రోలు, ఇంజనీర్ రేపల్లె డిప్యూటీ ఇంజనీర్, ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ నేటి వరకు ఎవరిని నియమిం చనందున ఇన్‌ఛార్జ్‌లు బాధ్యతలు నిర్వహించుచు న్నారని ఆయన పేర్కొన్నారు. కానీ ఇన్‌ఛార్జ్‌లు తమ ఉద్యోగ బాధ్యతను అదనంగా ఇన్‌ఛార్జి బాధ్యతలు నిర్వహించుచున్నందున అధిక పని భారంతో సమర్థవంతంగా సకాలంలో విద్యుత్ వినియో దారుల సమస్యలను పాలనాపరమైన సమస్యలను పరిష్కరించ లేక పోవుచున్నందున విద్యుత్ వినియో గాలు తమ సమస్యలను సకాలంలో పరిష్కారం కాక ఆర్థికంగా, మానసికంగా చాలా బాధలు పడుతున్నారని పేర్కొన్నారు. రేపల్లెలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, విద్యుత్ రెవిన్యూ కార్యాల యం ఏర్పాటు చేయుటకుపై ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయుటకు విద్యుత్ వినియోదారుల సమస్యలను సకాలంలో పరిష్కరించుటకు స్థానిక ప్రజా ప్రతినిధులు స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ బాపట్ల పార్ల మెంటు సభ్యులు టి. కృష్ణ ప్రసాద్, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌లు చర్యలు తీసుకోవాల్సిందిగా పట్టణాభివృద్ధి సంఘం నుంచి ఆయన విజ్ఞప్తి చేశారు.

గుంతలమయం రేపల్లె – పేటేరు – ఓలేరు రోడ్లు

– పట్టించుకోని అధికారులు పాలకులు

విశాలాంధ్ర – రేపల్లె : రేపల్లె నుండి పేటేరు మీదుగా ఓలేరు వైపు వెళ్లే రహదారి మార్గం పూర్తిగా గుంతల మయంగా అధ్వానంగా తయారైంది. ఏళ్ల తరబడి ప్రధాన రహదారి మార్గం అభివృద్ధికి నోచుకోకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పేటేరు నుండి ఓలేరు వెళ్లే రహదారి మార్గం గుంతల మయంగా మారింది అడుగడుగున గుంతలు ఏర్పడడంతో ఈ రోడ్డుపై ప్రయా ణించాలంటే వాహనదారులు, ద్విచక్రవాహన దారులు ఆర్టీసీ బస్సులు, ఆటోలు, సైకిలిస్టులు నరకయాతన అనుభవిస్తున్నారు. తారు రోడ్డు సగానికి పైగా నిలువునా కృంగిపోవటంతో ప్రయాణించాలంటే నడుములు కృంగిపో తున్నాయని వాహన దారులు వాపోతున్నారు. జాతీయ రహదారి నుండి ఓలేరు, పేటేరు, వెళ్లాలన్న పేటేరు నుండి జాతీయ రహదారికి చేరుకోవాలన్న ఈ రోడ్డు ప్రధాన మార్గంగా ఉంది. సుమా రుగా నాలుగు, ఐదు కిలోమీటర్ల మేర రోడ్డు పరిస్థితి అధ్వానంగా ఉండడంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న పంట పొలాలకు వెళ్లేందుకు రైతులు ఇక్కట్లు పడుతున్నారు. పంట ఉత్పత్తులను ఇళ్లకు చేర్చుకోవాలంటే ట్రాక్టర్లు ద్వారా రోడ్డు ద్వారానే ప్రయాణించవలసి ఉంది. పెదపులివర్రు, గోరిగపూడి, కోళ్ల పాలెం, లంక గ్రామాల ప్రజలు రేపల్లె వెళ్లేందుకు పేటేరు – ఓలేరు రోడ్డు ఒక్కటే దగ్గర మార్గంగా ఉంది. టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా ఈ రోడ్డు మార్గాన్ని అభివృద్ధి పరచడం జరిగింది. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ రోడ్డును పట్టించుకున్న దాఖలాలు లేవు, తిరిగి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం నాయకులు, సంబంధిత అధికారులు చొరవ తీసుకుని అధ్వానంగా గుంతలమ యంగా ఉన్న ఈ రహదారిని అభివృద్ధి పరచాలని వాహనదారులు గ్రామస్తులు కోరుతున్నారు.

పారిశుధ్యం మెరుగు పరిచేలా చర్యలు

విశాలాంధ్ర – రేపల్లె : రేపల్లె –పెనుమూడి రహదారి మార్గంలోని రేపల్లె ముఖద్వారం వద్ద గత కొద్ది కాలంగా రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్తాచెదారం, వ్యర్థపదార్థాలను జేసీబీ యంత్ర సహాయంతో రేపల్లెమున్సిపల్ కమిషనర్ సాంబశివ రావు ఆదేశాల మేరకు శానిటరీ ఇన్స్‌పెక్టర్ ఏ.రామచంద్రరావు, అసిస్టెంట్ సురేంద్ర కుమార్ సచివాలయ ఉద్యోగులు దగ్గరుండి పారిశుధ్యం మెరుగుపరిచే చర్యలు చేపట్టారు. రేపల్లె నుండి పెనుమూడి వెళ్లే ముఖద్వారం రోడ్డుకు ఇరు వైపులా చెత్తా చెదారం, కుళ్ళిన కొబ్బరి బోండాలు, వ్యర్థ పదార్థాలు కుప్పలు కుప్పలుగా పేరుకుపోయి ఉండడాన్ని గమనించిన మున్సిపల్ పారిశుధ్య శాఖ అధికారులు యుద్ధ ప్రాతిపదికన వాటిని తొలగించే విధంగా చర్యలు చేపట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టారు.

హెచ్ఐవీపై అవగాహన

విశాలాంధ్ర–చీరాల : ఎయిడ్స్ బాధితు లతో కలసి జీవిం చడం ద్వారా వ్యాధి రాదని శారీరక సంభ్యంతోనే ఎయిడ్స్ వ్యాప్తి చెందు తుందని చీరాల ఒకటవ పట్టణ సీఐ ఎం శ్రీనివా సరావు అన్నారు. మహిళామండలి ఆధ్వర్యంలో చేతన్య భారతి డిగ్రీ కళాశాలలో మీకు తెలుసా ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా మండలి పిఎం కె వెంకటరావు మాట్లాడుతూ ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబంధం గూర్చి, సుఖ వ్యాధులు, చికిత్స గూర్చి, కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి వివరించారు. ఎయిడ్స్ ఏక్ట్ 2017, ఏఆర్ టి మందులు, ఏపీ ఎస్ ఏసీఎస్ ఆప్, టోల్ ఫ్రీ నెంబర్ 1097 గుర్చి వివరించారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఎం నాగిరెడ్డి, మహిళామండలి సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-యద్దనపూడి : అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యం అని మండల టీడీపీ అధ్యక్షులు నల్లపనేని రంగయ్య చౌదరి అన్నారు. మండలంలోని గన్నవరం, పూనూరు గ్రామాలలో పల్లె పండుగ వారోత్స వాలు నిర్వహించారు. 50 లక్షల నిధులతో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా ప్రభుత్వం పాలన సాగిస్తుందని, గత ఐదేళ్ల వైసీపీ పాలనలో వ్యవస్థలన్నీ ధ్వంసం అయ్యాయన్నారు. రోడ్లు డ్రైన్లు మరమ్మత్తులకు నోచుకోక ప్రజలు తీవ్రఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. అభివృద్ధిని గాలికి వదిలేసి సంక్షేమం పేరుతో ప్రజలను మోసం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన రాష్ట్ర పునర్నాణానికి చర్యలు చేపట్టిందన్నారు. రోడ్ల నిర్మాణం మరమ్మత్తులను ప్రభుత్వం శరవేగంగా చేపడుతుంద న్నారు. సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దేం దుకు ప్రభుత్వం ప్రగతికి బాటలు వేస్తుందన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని వివరించారు. ప్రతి ఒక్కరికి ఉద్యోగ కల్పన కు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. గ్రామాలలో అన్ని సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు కృషి చేస్తున్నారు. అన్ని గ్రామాలను పక్కా ప్రణాళికతో అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఈరపనేని వాసు, వంకాయలపాటి సుబ్బారావు, దరువూరి వీరయ్య చౌదరి, వరద, గొట్టిపాటి సతీష్, పత్తిపాటి వేణు, సోమేపల్లి బాబు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బుజ్జిరెడ్డి మృతి బాధాకరం

విశాలాంధ్ర – చీరాల రూరల్ : చీరాల మండలం కావూరివారి పాలెం పంచాయితీ బొగ్గులవారిపాలెం నివాసి, తెలుగు దేశం పార్టీ నాయకులు కోట బుజ్జిరెడ్డి ఆకస్మిక మరణం చెందారు. విషయం తెలుసుకున్న చీరాల శాసన సభ్యులు మద్దులూరి మాల కొండయ్య మాట్లాడుతూ ఆయన మరణం పార్టీ శ్రేణు లకు బాధ కలిగించిందన్నారు. ఇటువంటి నాయకుని మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. అనంతరం పార్టీ శ్రేణులను సమాయత్త పరచి బుజ్జి రెడ్డి కుటుంబానికి రూ. 25వేలు తక్షణ ఆర్థిక సాయం అందించారు. పార్టీ ఎల్లప్పుడు ఆ కుటుంబానికి అండగా ఉంటుందని శాసనసభ్యులు తెలిపారు.

సభ్యత్వ నమోదు విజయవంతం చేయండి

రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

విశాలాంధ్ర – రేపల్లె : ఈనెల 26వ తేదీ నుండి టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమవుతున్న నేపథ్య ంలో రేపల్లె శాసనసభ నియోజక వర్గంలో సభ్యత్వ నమోదును విజయ వంతం చేయాలని రేపల్లె ఎమ్మెల్యే, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యత్వ రుసుము 100 రూపాయలతో తీసుకుంటే ఐదు లక్షలు ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. గతంలో ఈ బీమా రెండు లక్షల రూపాయ లకు ఉండేదని దానిని సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు ఇన్సూరెన్స్ క్రింద ఐదు లక్షల రూపాయలకు పెంచుతూ టీడీపీ జాతీయ అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారని మంత్రి సత్యప్రసాద్ తెలిపారు. సభ్యత నమోదులో గతంలో రేపల్లె అసెంబ్లీ నియో జకవర్గం ప్రథమ స్థానంలో ఉందని, అదేవిధంగా 26వ తేదీ నుండి ప్రారంభమవుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి కార్యకర్త పేరు నమోదయ్యే విధంగా నాయకులు, ఆయా వార్డుల, గ్రామ క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు బూత్ కన్వీనర్లు, శ్రద్ధ తీసుకొని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి కోరారు.

గిరిజనులను వేధింపులకు గురి చేస్తే చర్యలు : డీఎస్పీ

విశాలాంధ్ర – రేపల్లె : అగ్రకులాలకు చెందిన వారు ఎవరైనా హరిజన, గిరిజనులను వేధింపులకు గురి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రేపల్లె డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావు అన్నారు. భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 16వ తేదీన నమోదు కాబడిన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు సంబంధించి దర్యాప్తు నిమిత్తం నేరస్థులను, సాక్షులను విచారణ నిమిత్తం భట్టిప్రోలు మండలం పెదలంక మద్య గూడెం గ్రామంలోని నేర స్థలంను, ఫిర్యాదుదారుడైన గొరిక పూడి ప్రసాద్‌తో పాటు కొంతమంది సాక్షులను విచారించారని డీఎస్పీ వివరించారు. వీరివెంట భట్టిప్రోలు ఎస్ఐశివయ్య, పెదలంక వీఆర్వో, వీఆర్ఏలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో ఎంపికైన పుష్ప

విశాలాంధ్ర–చీరాల : జడ్పీహెచ్ఎస్ త్రోవగుంట నందు బాలికల అండర్ 17 వాలీబాల్ జిల్లాస్థాయి సెలక్షన్స్‌లో వేటపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కె పుష్ప అనే విద్యార్థిని రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనటకు ఎంపికై నట్లు పాఠశాల హెచ్ఎం. ఫణి సత్యనారా యణ తెలిపారు. ఈనెల 21వ తారీఖున శ్రీ సత్యసాయి జిల్లా హిందూ పూర్‌లో జరుగు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనడం ఆనందదాయక మన్నారు. ఈ విద్యార్థిని ఉత్తమ ప్రతిభ భ కనబరచుటకు తర్ఫీదునిచ్చిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్స్ ఏ కోటేశ్వరమ్మ, జే.శ్రావణిలను ప్రధానో పాధ్యాయులు ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

బాల్య వివాహాలు చట్టరీత్యానేరం

విశాలాంధ్ర – బాపట్ల టౌన్ : బాల్య వివాహం సామాజిక దురా చారమని చట్టాలు, వాటిలోని సాంప్రదాయాలు బాల్య వివాహ చట్టాన్ని అడ్డుకోజాలవని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్ర చూడ్,జస్టిస్ జేబీ పార్దివాల, జస్టిన్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరిం చిందని స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి పొందుగల ప్రసాద్ పేర్కొన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి బాల్య వివాహాల నిర్మూలనకు సర్వే నిర్వహించాలని జిల్లా స్థాయిలో బాల్య వివాహాల నిరోధించే బాధ్యత ఆయా జిల్లాల కలెక్టర్లు ఎస్పీలు తీసుకోవాలని సుప్రీంకోర్టు తెలిపిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ బాపట్ల ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీ వారితో చైల్డ్ ట్రాఫికింగ్ బాల్య వివాహ రహిత భారతదేశం అనే అంశాలపై అవగాహన ర్యాలీ నిర్వ హించారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, యాక్సెస్ టు జస్టిస్ ప్రతి నిధులు, సిఫార్సు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

- ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. బాపట్ల పురపాలక సంఘం పాత బస్టాండ్ వద్ద మునిసిపల్ కమీషనర్ జి. రఘునాథ రెడ్డి సూచనలతో మెప్మా వారి ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన అర్బన్ మార్కెట్ స్టాల్స్‌ను వేగేశన నరేంద్ర వర్మ ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో డ్వాక్రా గ్రూపు సభ్యులచే స్వయంగా తయారు చేసిన ఉత్పత్తుల స్టాల్స్‌ను శాసన సభ్యులు సందర్శించి ఉత్పత్తులను పరిశీలించారు. అనంతరం ఆహార పదార్థాలను రుచి చూశారు. గ్రూపు సభ్యులు వ్యాపారాలు మెరుగు పరుచుకొనుటకు అవసరమైన రుణాలను బ్యాంకుల ద్వారా ఇప్పించాలని మెప్మా సి.యమ్. యమ్.కి సూచించారు. కార్యక్రమంలో టీడీపీ మండల మహిళా అధ్యక్షురాలు కాగిత నాగభూషణ కుమారి, పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజిని, టీడీపీ యువత పార్లమెంట్ కార్యదర్శి అడె వంశీ, 33వ వార్డు ప్రెసిడెంట్ ఐనంపూడి షాలెంరాజు, మెప్మా సి.ఎం.ఎం.యన్. సుబ్రహ్మ ణ్యం, సీ.ఓ.లు, ఆర్.పీలు, డ్వాక్రా సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు సర్పంచ్ శంకుస్థాపన

విశాలాంధ్ర - కర్లపాలెం : కూటమి ప్రభుత్వం పల్లెల అభివృద్ధే ధ్యేయంగా అమలు చేస్తున్న పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా శనివారం నర్రావారిపాలెం పంచాయితీలో సర్పంచ్ నక్కల శేషాద్రి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పల్లెల అభివృద్ధి ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వంలో పల్లెలు అభివృద్ధి చెంది రూపురేఖలు మారనున్నాయన్నారు. టీడీపీ పార్లమెంట్ నాయకులు నక్కల వెంకటస్వామి, మాజీ సర్పంచ్ కోమట్ల కృష్ణవలపతిరెడ్డి, గోపిరెడ్డి తదితరులున్నారు.

గ్రామాల అభివృద్ధికే పల్లె పండుగ

విశాలాంధ్ర - బాపట్ల : గ్రామాల అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పల్లె పండుగ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలుగుదేశం పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు మాజీ ఎంపీటీసీ కాగిత నాగభూషణకుమారి తెలిపారు. మండలంలోని ఈతేరు గ్రామంలో శనివారం మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మంజూరైన పశువుల షెడ్ నిర్మా ణానికి షెడ్‌కు శంకుస్థాపన చేశారు. సర్పంచ్ దమ్ము మార్తమ్మ, టీపీ కె.శ్యామ్, ఎమ్.సాంబశివరావు, ఎ.పౌలు, బి.హైమారావు, పి.అరుణ తదితరులున్నారు.

చీరాలలో వాక్‌ఫర్ ఫ్రీడమ్

విశాలాంధ్ర-చీరాల : ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న మానవ అక్రమ రవాణా బానిసత్వ నిర్మూలనలో భాగంగా వాక్ ఫర్ ఫ్రీడమ్ అనే కార్యక్రమాన్ని నిర్వహించామని,చీరాల డీఎస్పీ పి జగదీష్ నాయక్ అన్నారు. శనివారం మదర్ సర్వీస్ సొసైటీ చీరాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాక్ ఫర్ ఫ్రీడమ్ కార్యక్రమాన్ని డీఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ జగదీష్ నాయక్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న మానవ అక్రమ రవాణాన్ని అరికట్టవలసిన బాధ్యత ప్రతి ఒక్క పౌరునిపై ఉందని, యువత ఈ బాధ్యతను స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చీరాల ఒకటవ పట్టణ సీఐ ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ నేడు మానవ అక్రమ రవాణా ద్వారా అటు పురుషులు మహిళలను తరలించడం జరుగుతుందన్నారు. మానవ అక్రమ రవాణాకు పాల్పడిన ముఠాలు వారిని వ్యభిచార గృహాలకు, అవయవ అక్రమ వ్యాపారాలకు వినియోగిస్తున్నార న్నారు. కుటుంబ సభ్యులు ఎవరైనా కనిపించనప్పుడు వెంటనే 1098 మరియు 112 నెంబర్లకు ఫోన్ ద్వారా సమాచారం అందించాలన్నారు. చైతన్య భారతి డిగ్రీ కళాశాల విద్యార్థినిలు, పోలీసు సిబ్బంది ఆయా కళాశాలల సిబ్బంది పాల్గొన్నారు.

చేతివృత్తిదారులకు రుణాలు మంజూరు చేయాలి

- చేతివృత్తిదారుల సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు గొట్టుముక్కల బాలాజీ డిమాండ్

విశాలాంధ్ర - రేపల్లె : బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసి చేతివృత్తిదారులకు రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ చేతివృత్తి దారుల సమాఖ్య ఏపీ ఆధ్వర్యంలో ఈనెల 22న రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ శాఖ కార్యాలయాల వద్ద నిర్వహిస్తున్న ధర్నాల్లో పాల్గొని విజయవంతం చేయాలని చేతివృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు గొట్టుముక్కల బాలాజీ కోరారు. శనివారం భట్టిప్రోలులోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ గత ప్రభుత్వం చేతివృత్తులను ప్రోత్సహిస్తామని 56 కార్పొరేషన్లను ఏర్పాటు చేసి ఆయా కార్పొరేషన్లకు ఛైర్మన్ లను, పాలకవర్గాలను నియమించి ఒక్క రూపాయి కూడా నిధులు మంజూరు చేయకుండా చేతివృత్తి దారులను మోసం చేసిందని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఎన్నిక లకు ముందు "సూపర్ సిక్స్" వాగ్దానాలతో పేదలను, చేతివృత్తి దారులను ఆదుకుంటామని హామీలనిచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు వంద రోజులు గడిచిన చేతివృత్తి దారులను ఆదుకునేందుకు ఎలాంటి హామీలు అమలు చేయ లేదని బాలాజీ అన్నారు. రాష్ట్ర జనాభాలో 30 శాతంగా ఉన్న చేతివృత్తిదారులను ఆదుకునేందుకు రాష్ట్ర బడ్జెట్‌లో 25 శాతం నిధులు కేటాయించి 50 శాతం సబ్సిడీతో కూడిన రుణాలను మంజూరు చేయాలని కోరుతూ 22వ తేదిన జరిగే ధర్నాలో చేతి వృత్తి దారులు పాల్గొని విజయవంతం చేయాలని బాలాజీ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో చేతివృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర సమితి సభ్యులు కొడాలి రామ కోట్లేశ్వరరావు, ఏఐటీయూసీ నాయకులు విష్ణుమొలకల శ్రీనివాసరావు, వి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నిష్పక్షపాతంగా విచారణ జరిపి దోషులను శిక్షించాలి

విశాలాంధ్ర-చీరాల : పాపాయపాలెనికి చెందిన పులి శ్రీనివాసరావుది యాక్సిడెంట్ కాదని పథకం ప్రకారం జరిగిన హత్యని పోలీసు ఉన్నతాధికారులు నిష్పక్ష పాతంగా విచారణ జరిపి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ చీరాల పట్టణంలో రాస్తారోకో నిర్వహించారు. శనివారం ఉద యం పదిగంటలకు చీరాల రూరల్ ప్రాంతం నుంచి ట్రాక్టర్లతో పట్టణంలోకి వచ్చిన చీరాల రూరల్ గ్రామాలకు చెందిన ప్రజలు ములాయం సింగ్ యాదవ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చీరాల గడియార స్తంభం సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు. శ్రీనివాసరావు కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ స్లోగన్స్ ఇచ్చారు. చీరాల డిఎస్పీ జగదీష్ నాయక్ ఖచ్చితమైన హామీ ఇవ్వాలని కోరారు. చీరాల డిఎస్పీ జగదీష్ నాయక్ వచ్చి పోస్టుమార్టం రిపోర్ట్ ఫోరెన్సిక్ డిపార్ట్‌మెంట్ మంగళగిరికి పంపించామని రాగానే పులి శ్రీనివాసరావుది హత్య యాక్సిడెంట్ అనేది నిర్ధారణ అవుతుందని చనిపోయిన శ్రీనివాసరావు కేసులో నిజాలు తెలుస్తామని ప్రజలు సహకరించి దీక్ష విరమించాలని కోరగా డిఎస్పీ హామీ మేరకు దీక్ష విరమించారు.

ఇసుక ట్రాక్టర్ల నుంచి నగదు వసూళ్లతో ధర్నా

కొల్లూరు లాక్‌సెంటర్‌లో ఆందోళన చేస్తున్న వ్యక్తులతో మాట్లాడుతున్న ఎస్సై ఏడుకొండలు

విశాలాంధ్ర- కొల్లూరు : ఇసుక ట్రాక్టర్ల వద్ద నగదు వసూళ్లు చేయడం వివాదాస్పదమై ధర్నా చేపట్టిన సంఘటన మండల కేంద్రం కొల్లూరులో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలే మేరకు మండల పరిధిలోని పెసర్లంక సమీపంలో అరవింద వారధి వద్ద కృష్ణా నదిలో ఇసుక ట్రాక్టర్ల ద్వారా తరలింపు జరుగుతుంది. ఆ గ్రామానికి చెందిన ట్రాక్టర్లకు తోడు బటయ ప్రాంతాల నుంచి ట్రాక్టర్లు సైతం వస్తుండటంతో స్థానికులు అభ్యం తరం వ్యక్తం చేశారు. బయట ప్రాంతాల ట్రాక్టర్లు తమ గ్రామంలో ఇసుక తవ్వకాలు చేపట్టరాదని, ఒక వేళ వచ్చినట్లయితే ట్రాక్టర్‌కు రూ. 500 స్థానికంగా ఉన్న శివాల యం అభివృద్ధి కోసం చెల్లించాలని ఆంక్షలు విధించారు. దీనితో కొల్లూరుకు చెందిన వ్యక్తి రూ. 500 చెల్లించేందుకు ఇష్టపడకపోవ డంతో అతని ట్రాక్టర్‌లో ఇసుక ఆలయం వద్ద పోయించి పంపడంతో ఆందోళ నకు దారితీసింది. కొల్లూరు లాక్‌సెంటర్‌లో ఆవ్యక్తి రోడ్డుపై ట్రాక్టర్లు నిలిపి తమ గ్రామంలోంచి పెసర్లంక వ్యక్తుల ఇసుక ట్రాక్టర్లు ఎలా వెళతాయని రాస్తారోకోకు దిగడంతో వాహనాల రాకపోకలకు అంతరా యం ఏర్పడింది. ఆందోళన సమాచారం అందుకున్న కొల్లూరు ఎస్‌ఐ జి. ఏడుకొండలు పెసర్లంకకు చెందిన వ్యక్తులతో పాటు, కొల్లూరుకు చెందిన వ్యక్తులతో చర్చించి ఆందోళనను విరమింపజేశారు. ట్రాక్టర్లలో ఇసుక తరలింపుకు నగదు వసూళ్లు తగవని, ఇకపై ఆంక్షలు విధించి నగదు వసూళ్లు చేపట్టరాదని పెసర్లంకకు చెందిన వ్యక్తులకు సూచించారు.

మద్యం దుకాణం ఎత్తివేయాలని ఆందోళన

విశాలాంధ్ర - చీరాల రూరల్ : కూటమి ప్రభుత్వం నూతన మద్యం పాలసీ రూపొందించి ప్రైవేటు వ్యక్తులకు మద్యం దుకాణాలను లాటరీ పద్ధతిలో కేటాయించింది. చీరాల మండలం వాడరేవు సముద్ర తీర గ్రామంలో ఇండ్ల మధ్యన, బీచ్ సమీపంలో మద్యం దుకాణం ఉంటే రక్షణ ఉండదని ఈ ప్రాంతంలో దుకాణం వద్దని స్థానికులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యాటకులకు, గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయన్నారు. సముద్రంలో చేపల వేటకు వెళ్లిన మత్స్యకారులు రోజుల తరబడి సముద్రంలోనే ఉంటారని, ఇండ్ల మధ్య మద్యం దుకాణం ఏర్పాటుతో మహిళలకు రక్షణ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. ఈ ప్రాంతంలో మద్యం దుకాణం ఏర్పాటు సరికాదని అధికారులు పునరాలోచన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు పాకల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-సింగరాయకొండ : స్థానిక సింగరాయకొండ మండల పరిధిలోని పాకల విద్యార్థిని విద్యార్థులు ఎస్‌జిఎఫ్ఐ రాష్ట్రస్థాయి జూడో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.వివిస్ ప్రసాద్ స్కూల్ ఆవరణలో శనివారం నిర్వహించిన సమావేశంలో తెలిపారు. జిల్లా స్థాయి జూడో ఎంపిక కార్యక్రమంలో అండర్ -17 విభాగంలో వివిధ వెయిట్ కేటగిరిలలో ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పిల్లి.హజరత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం బాలికల విభాగంలో 1 కె హర్షిత-36, 2. కె పూజిత-40, 3.వి శృతి-44,4.కె సిపోరా-48, 5. వి వైష్ణవి -52, 6.సిహెచ్ హెప్సిబా-57, 7.వి వెన్నెల-63, 8. కె స్వరూప-70, బాలుర విభాగంలో 1. హెచ్.కళ్యాణ్ కుమార్-40, 2.యస్ శ్రీరామ్ -45, 3. కె నాగ వెంకట సాయి -50, 4. వి ధరణి కుమార్ -55, 5. యన్ నాగభూషణ్ ౦50, కేజీల విభాగంలో ఎంపికైనారు. ఈ నేపథ్యంలో వీరు ఈనెల 20 నుంచి 21వ తేదీ వరకు తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో జరిగే జూడో పోటీలలో పాల్గొనున్నారని వివరించారు. ఎంపికైన విద్యార్థిని, విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

అభివృద్ధి కార్యక్రమాలపై నిరంతరం పర్యవేక్షించాలి

– ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్

విశాలాంధ్ర - బాపట్ల : సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని బాపట్ల పార్లమెంటు సభ్యులు, లోక్ సభ ప్యానల్ స్పీకర్, హోమ్ వ్యవహారాల స్టాండింగ్ కమిటీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ తెలిపారు. కలెక్టరేట్ ఆవరణలో రూ. ఐదు లక్షల నిధులతో ఏర్పాటు చేసిన ఎంపీ ల్యాడ్స్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను పార్లమెంట్ సభ్యులు శనివారం రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అనంతరం ఎంపీ, జిల్లా కలెక్టర్, బాపట్ల శాసనసభ్యులు కలిసి జ్యోతి వెలిగించారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధుల వినియోగంలో పారదర్శకత ఉండాలని పార్ల మెంటు సభ్యులు చెప్పారు. జిల్లాలో జరుగు తున్న అభివృద్ధి పనుల పురోగతిని ప్రజలకు తెలియపం చాలన్నారు. బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గంలో ఎస్సీ జనాభా అధికంగా ఉండడంతో వారి అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. ప్రతి ఏటా ఎంపీ ల్యాడ్స్ కింద పార్లమెంట్ నియోజకవర్గానికి రూ.ఐదు కోట్ల నిధులు పార్లమెంట్ నుంచి విడుదల వు తాయన్నారు. వాటిని ఎస్సీ, ఎస్టీలు అధికంగా ఉన్న ప్రాంతాలలో అభివృద్ధికి కేటాయి స్తామన్నారు. కేంద్రం నిధులను పర్యవేక్షించడానికి ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు జరపాల్సి ఉందన్నారు. కేంద్రం నిధులు మంజూరయ్యే ఆయా శాఖల అధికారులంతా సమన్వయంతో పని చేస్తే జిల్లా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన వివరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, సిపిఓ శ్రీనివాసులు, ఆర్డీఓ గ్లోరియా పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

విశాలాంధ్ర-సంతనూతలపాడు : ఒంగోలులోని పీఏజీ కన్వెన్షన్ హాల్ నందు శనివారం సంత నూతలపాడు గ్రామానికి చెందిన టీడీపీ నాయ కులు వేమా అంకం శెట్టి కుమారుడు మణికంఠ కోడలు నాగలక్ష్మి రిసెప్షన్ వేడుకల కార్యక్ర మానికి సంతమాలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్ పాల్గొని నూతన వధూవరులైన మణికంఠ నాగలక్ష్మి లకు అక్షింతలు వేసి ఆశీర్వ దించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నేత వేమా అంకం శెట్టి మాజీ సర్పంచ్ రంప తోటి అంకారావు బీజేపీ నాయకులు దుంపా కోటిరెడ్డి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి అడకా స్వాములు టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరి బాబు శ్రీరామ్ మూర్తి బొడ్డు శంకర్ బాబు చిట్టెం శెట్టి శ్రీనివాసరావు మట్టా పోలిశెట్టి సిహెచ్ వెంకటసుబ్బయ్య ఎం బ్రహ్మయ్య గుంటూరు రంగనాయకులు ఎస్ ఉమా మహేశ్వరరావు ఆర్యవైశ్య నాయకులు నీలి శెట్టి వెంకటసుబ్బారావు వేమా కృష్ణారావు మాజీ జర్నలిస్ట్ జి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పంట పాలాలను పరిశీలన

వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్

విశాలాంధ్ర-తర్లుపాడు : గత 5 రోజులుగా కురుస్తున్న వర్షాలకు తర్లుపాడు మండలంలోని సీతానాగులవరం, చెన్నారెడ్డిపల్లె, గొల్లపల్లె గ్రామాల్లో రైతులు సాగుచేసిన మినుము, ప్రత్తి, కంది, మరియు పొగాకు పంటలను మార్కాపురం డివిజన్ వ్యవసాయ సంచాలకులు డి బాలాజీ నాయక్, మండల వ్యవసాయ అధికారి టి వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారుసయుక్తంగా రైతు సోదరులతోమాట్లాడుతూ వర్షాలు తగ్గిన తర్వాత దెబ్బతిన్న పంటల ప్రాథమిక నివేదికలను పై అధికారులకు తెలియజేస్తామని అన్నారు. మినుములో ఈ వర్షాలకు ఇనప ధాతువు లోపం ఎక్కువగా వచ్చిందని, దీనివల్ల పైరంతా తెల్లగా అయ్యి మొక్క ఆహారం తయారు చేసుకోలేక ఎండిపోతుందని తెలిపారు. దీని నివారణకు ఈ డి టి ఏ (ఫెర్రస్ సల్ఫేట్) 1 గ్రామం లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని, ఇలా వారానికి 2 సార్లు పిచికారి చేయాలని తెలిపారు. అలానే కంది పంటలో వర్షానికి ఫైరిపెడ్ నల్లి ద్వారా ఎర్ర తెగులు వ్యాపిస్తుందని, దీని నివారణకు వెట్టబుల్ సల్ఫర్ ఎకరాకు 500 గ్రాములు వర్షం వెళ్ళిన వెంటనే పిచికారీ చేసి నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ ఎస్ విష్ణు, పూర్ణ శంకర్, సావిత్రి మరియు రైతులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ సర్పంచ్‌గా రత్నమేరి

విశాలాంధ్ర - కారంపూడి : మండలంలోని ఇనుపరాజు పల్లె గ్రామ ఇన్‌చార్జ్ సర్పంచ్‌గా తగరం రత్నమేరి సంతోష్ శనివారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు సర్పంచ్‌గా ఉన్న తగరం బుజ్జమ్మాయి అనారోగ్య కారణాల వలన సెలవు పెట్టడంతో రత్నమేరి సంతోష్‌కు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పంగులూరి అంజయ్య, గోళ్ల సురేష్‌యాదవ్, మునుగోటిసత్యం, చప్పిడి రాము, మస్తాన్‌జాని, బాలకృష్ణ, బాలునాయక్, నరసింహారెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, కొండలు, నాగరాజు, రామయ్య పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పథకం పరిశీలన

విశాలాంధ్ర-బేస్తవారిపేట : స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశా లలో జరుగుతున్న మధ్యాహ్న భోజ నం పథకాన్ని న్యాయవాది చల్ల గాలి పోలయ్య శనివారం పరిశీలి ంచారు. హైకోర్టు వారి ఆదేశాల మేరకు గిద్దలూరు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకం అమలు గురించి పరిశీలించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందించిన ఆహారాన్ని పరిశీలించి రుచి చూశారు. అనంతరం టోల్ ఫ్రీ నెంబర్ 15100 గురించి వివరించారు. విద్యార్థు లకు ఏమైనా సమస్యలున్నట్లయితే ఈ టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదిం చాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. తిరుపతిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

విశాలాంధ్ర-టంగుటూరు: మండలం కొణిజేడు గ్రామంలో రైతు సాధికార సంస్థ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచరల్ ఫార్మింగ్ వారి ఆధ్వర్యంలో గ్రామంలోని సాగినేని పద్మావతి యువరైతు 200 లీటర్ల దశపర్ణి కషాయం ప్రకృతి వ్యవసాయ విభాగం వారు సామూహికంగా తయారు చేయించడం జరిగింది. దశ పర్ని కషాయం గురించి ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇంచార్జ్ వెంకట్రావు గారు మాట్లాడుతూ దశ పర్ని కషాయం తయారు చేయుటకు 10 రకాల స్థానికంగా దొరికే ఆకులు మరియు ఆవు పేడ ఆవు మూత్రం పసుపు పచ్చిమిర్చి లతో దీనిని తయారు చేసుకోవాలి దశపరిని దశ పర్ని కషాయం తయారు కావడా నికి 45 రోజుల సమయం పడుతుంది. ఇది అన్ని రకాల పంటలలో పురుగులు మరియు తెలుగులో నివారణ కొరకు చాలా చక్కగా ఉపయో గపడుతుంది అని తెలియజేయడం జరిగింది. రైతు సోదరులందరూ కూడా ఇటువంటి ఖర్చు లేకుండా ఈ కషాయాన్ని తయారు చేసుకోవచ్చు అని తెలియజేయడం జరిగింది ఇది ఆరు నెలల వరకు నిలువ సామర్థ్యం కలిగి ఉంటుంది అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది యూనిట్ ఇంచార్జ్ విజయలక్ష్మి గారు ఐ సి ఆర్ పి లు సుజాత మరియమ్మ త్రివేణి హరిత కవిత జోష్న శృతి ఎస్ ఎస్ జి మహిళలు ఆళ్ల రాజేశ్వరిగారు లక్ష్మీ గారు కొణిజేడు గ్రామం గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

ఇది జాతీయ రహదారి.......!

విశాలాంధ్ర-పుల్లలచెరువు : నిత్యం వందలాది వాహ నాలు తిరిగే నేషనల్ హైవే 565 నెంబర్ రహదారి ఇలా ఉందేంటి అనుకుంటు న్నారా... అవును గుంతలు రోడ్డు ఇరుపక్కల చుట్టూ జూబుపొర చెట్లతో నిండి ఉంటుంది. 565 నెంబర్ రహదారిహైదరబాద్ నుంచి నంద్యాల వరకు వెళ్లుతుంది. ఈ రహదారి కొంత భాగం పుల్లల చెరువు మండలంలో ఉంటుంది. ప్రకాశం జిల్లా మల్లాపాలెంరోడ్డు దగ్గర నుండి పల్నాడు సరిహద్దు వరకు గుంతల మయంగా మారిపోయింది. నిత్యం ఈ రహదారిలో వందలాది వాహనాలు వెళ్తుతుంటాయి. ఈ వాహనాలలో అది కారులు, రాజకీయ నాయకులు ఇతర శాఖలు వారు ప్రయాణం చేస్తుం టారు. గుంతల్లో వాహనాలు దిగబడి, రాయిస్‌లో విరిగి నరక యాతన అనుభవిస్తుంటారు. అధికారులుమాత్రం కనీసం గుంతల్లో మట్టి పోందా మని ఆలోచన కూడా రాకపోవటం, విడ్డూరంగా ఉంది. చిన్నపెద్ద వాహనా లదారులు ఇబ్బందులు పడుతున్నామని ప్రయాణికులు విమర్శిస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

విశాలాంధ్ర-దొనకొండ: రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని కొచ్చెర్ల కోటలో శనివారం జరిగింది. తెలిసిన వివరాలు గ్రామానికి చెందిన చీరాల సంతమ్మ (55) అనారోగ్య కారణ ంతో వైద్యుని వద్దకు వెళ్ళి వస్తుంది. మాచర్ల నుండి సిమెంట్ లోడ్‌తో వస్తున్న లారీ డ్రైవర్ కొచ్చెర్లకోట జంక్షన్‌లో ఆపి రోడ్డు మార్గం కనుక్కుంటూ రోడ్డు దాటుతున్న సంతమ్మను గమనించకుండా వాహనాన్ని ముందుకు నడిపాడు నడుము, కాళ్ళపై నుండి లారీ వెళ్ళటంతో తీవ్ర రక్త స్రావమైంది. బంధు వులు మార్కాపురం వైద్య శాలకు తరలించినప్పటికీ మృతి చెందినట్లుగా వైద్యులు నిర్ధారించారు. ఒంటరిగా జీవిస్తున్న సంతమ్మ మృతితో బంధువులు విషాదం వెలిబుచ్చారు.

ఆలయంలో గుడి గంటలు చోరీ

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండలకేంద్రమైన పుల్లల చెరువు పట్టణ సమీపంలోని చౌటపల్లి ప్రసన్నఅంజనేయ స్వామి ఆలయంలో గుడి గంటలు చోరీకి గురయ్యాయి. శనివారం ఉదయం ఆంజనేయ స్వామి గుడికి వెళ్లి పూజారి తలుపులు తెరిచి చూడగా గుడిలో గంటలు చోరీకి గురైనాయని, గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారని ఆలయ పూజారి కె.ఉమామహేశ్వర శర్మ తెలిపారు. గుడికి ఉత్తర ద్వారం వైపు ఉన్న గడియ పగులగొట్టి లోనికి ప్రవేశించి ఒక పెద్ద గంట, దాదాపు ముప్పై చిన్నగంటలు చోరీకి గురయ్యా యన్నారు. వీటి విలువ ముప్పయి వేల రూపాయల విలువ ఉంటాయని ఆయన తెలిపారు. ఈ చోరీ సంఘటన పై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆలయ పూజారి కె.ఉమామహేశ్వర శర్మ తెలిపారు.

ప్రభుత్వ పాఠశాల స్థలం కూటమి నేతల యత్నం

విశాలాంధ్ర-పుల్లలచెరువు : ప్రభుత్వ పాఠశాలలో ఉన్న ఖాళీ స్థలాన్ని ఆక్రమణ చేసుకునేందుకు గ్రామంలోని కూటమి నాయకులు కొందరు ప్రయత్నం చేస్తున్న సంఘటన మండలంలోని చాపలమడుగు శనివారం గ్రామంలో జరిగింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వ రాగానే వారు పాఠశాల ప్రహరీ గోడ దాటి స్థలాన్ని ఆక్రమించుకునేందుకు పాఠశాల ఆవరణలో స్థంబాలను పాతారు. ముందున్న పాఠశాల ప్రహరీ గోడను కూల్చే ప్రయత్నం చేసేందుకు సిద్ధం కావడంతో ఇది గమనించిన పాఠశాల హెచ్ఎం పాఠశాలలో ఆవరణలో జరుగుతున్న విషయం గమనించి ఎంఈవో దృష్టికి, సమస్యను తీసుకుని రావడంతో ఎంఈవో పాఠశాలలో జరుగుతున్న విషయాలను ఎంపిడివో, వసంత నాయక్ ఎస్ఐ కి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ విషయంపై మార్కాపురం సబ్‌కలెక్టర్ సోమవారం తనిఖీ చేసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

మంచికి సహకరిస్తాం.. తప్పు చేస్తే నిలదీస్తాం

- మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : కూటమి ప్రభుత్వం చేసే మంచి పనులకు సహకరిస్తామని అధికారం ఉందని ప్రజా వ్యతిరేఖ విధానాలకు పాల్పడుతూ తప్పు చేస్తే నిలదీస్తామని మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. వైసీపీ కార్యాలయంలో శనివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోన మాట్లాడుతూ బాపట్ల కేంద్రంగా జిల్లా ఏర్పాటు జరిగిందని దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అదేవిధంగా బాపట్లలో పునాదుల దశలో ఉన్న మెడికల్ కళాశాలను పూర్తి చేయాలని కోరారు. రాజకీయాలను పక్కనబెట్టి ప్రజలకు మంచి చేయాలే కానీ అధికారం ఉంది కదా అని ఇష్టంవచ్చినట్లు ప్రవర్తించకుండ మంచి పాలన అందించాలన్నారు. 14 ఏళ్ల క్రితం ఆవిర్భవించిన పార్టీ వైసీపీ తరుపున ప్రజల పక్షాన పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండలాధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, మూలపాలెం సర్పంచ్ బొలిమేర అనీల్, వైసీపీ నాయకులు జోగి రాజా, గవిని కృష్ణమూర్తి, వడ్డిముక్కల డేవిడ్, యోహోషువ తదితరులున్నారు.

రేపు వైసీపీ జిల్లా అధ్యక్షుడు
మేరుగ ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన మాజీ మంత్రి మేరుగ నాగార్జున ప్రమాణ స్వీకారం ఈ నెల 21వ తేదీన బాపట్లలో జరుగుతుందని నియోజకవర్గంలో ఉన్న పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా హాజరు కావాలని మాజీ శాసన సభ్యులు కోన రఘుపతి పేర్కొన్నారు. పట్టణంలోని రథంబజార్‌లోని వైఎస్ఆర్‌పీ పార్టీ కార్యాలయంలో కార్యాలయంలో కోన విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కోన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడం లో విఫలం అయింది. సంక్షేమ పథకాల సృష్టికర్త వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన చేసి పేదలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. పేదలకి అందాల్సిన సంక్షేమ పథకాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. మెడికల్ కళాశాలన్నిటిని ముందుకు సాగకుండా ఆపివేశారని ఆరోపణ చేశారు. వైసీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. టిడిపి కూటమి శ్రేణులు నిరంతరం పార్టీ కార్యకర్తలపై దాడులకు పాల్పడుతున్నారన్నారు. 21 వ తేదీన నా జరుగు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి నియోజక వర్గం నుంచి పార్టీ కార్యకర్తలు నాయకులకి హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గవిని కృష్ణమూర్తి, మండల పార్టీ అధ్యక్షులు కొకి రాఘవరెడ్డి, జోగి రాజా, వడ్డిముక్కల డేవిడ్, అంకమ్మరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి రూ.25వేలు విరాళం అందజేత



విశాలాంధ్ర-సీఎస్‌పురం : కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి సీఎస్‌పురంకు చెందిన టీడీపీ యువ నాయకులు మన్నేపల్లి కార్తిక్ రూ. 25 వేలను కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డికి శనివారం ఆయన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రు లకు ఎక్కడా లేని రీతిలో కార్పొరేట్ ఆసుపత్రిలాగా కనిగిరి ప్రభుత్వ వైద్యశా లను తీర్చిదిద్దుతున్న కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డికి ఆసుపత్రి అభివృద్ధిలో భాగంగా తనవంతు రూ.25 వేలు ఎమ్మెల్యేకు అందజేసినట్లు మన్నేపల్లి కార్తిక్ తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ యువకుడు తెలుగుదేశం పార్టీలో చురుగ్గా కార్యక్రమాలలో పాల్గొంటున్న మన్నేపల్లి కార్తిక్ ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి 25 వేలు అందించడం అభినందనీయమని ఈ సందర్భంగా మన్నేపల్లి కార్తిక్‌ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో మన్నేపల్లి సాయి, సంగిశెట్టి సుబ్బారావు, గుర్రం హరి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి నిరుపేదకు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలి

- ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్
- కలెక్టరేట్‌లో జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశం

విశాలాంధ్ర - బాపట్ల : కేంద్రం నిధులతో అమలయ్యే సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి నిరుపేదకు అధికారులు అందించాలని పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ తెలిపారు. జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం (దిశ) శనివారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. కమిటీ చైర్మన్‌గా పార్లమెంట్ అధ్యక్షులు కృష్ణ ప్రసాద్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.కేంద్ర ప్రభుత్వం ఖర్చు పెడుతున్న ప్రతి పైసా నిరుపేదకు చేరాలని బాపట్ల పార్లమెంట్ సభ్యులు అన్నారు. అత్యంత పారదర్శకంగా పథకాలు అమలై అభివృద్ధి పనులు జరగాలన్నారు. ఆర్థికంగా, సామాజికంగా అత్యంత వెనుక బాటులో ఉన్న ఎస్సీ, ఎస్టీలకు లబ్ధి చేకూరాలని ఆయన సూచించారు. అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఐదో స్థానంలోకి ఎదగాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని వివరించారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరికి విద్య అందడం, యువత నైపుణ్యాలు అభివృద్ధి చేయడం, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు స్థాపించేలా ఔత్సాహికులను ప్రోత్సహించాల న్నారు. ప్రాథమిక వైద్యం ప్రతి ఒక్కరికి అందాలి, ఉపాధి హామీ పథకం ద్వారా నిరుపేదలకు ఉపాధి చూపించాలని ఆయన చెప్పారు. అభివృద్ధి పనులు, ఎంపీ ల్యాడ్స్ నిధుల వినియోగంలో పారదర్శకత పాటించాలని స్పష్టం చేశారు. స్వచ్ఛ భారత్, పేదరిక నిర్మూలనపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. వికసిత్ భారత్-2047 లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు సాగుతున్నాయన్నారు. 44 పథకాలకు కేంద్రం నిధులు వస్తున్నాయన్నారు. బాపట్ల జిల్లాలో యువతకు ఉపాధి చూపడం, వారి నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, స్వయం ఉపాధి కల్పించడమే ప్రాధాన్యతగా పనిచేయాలన్నారు. అన్ని శాఖలలో కేంద్రం, రాష్ట్రం నుంచి నిధులు పెండింగ్లో ఉంటే స్పష్టమైన నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పేదరికం నుంచి ప్రజలు విముక్తి పొందేలా అధికారులు పనిచేయాలని పార్లమెంట్ సభ్యులు కృష్ణప్రసాద్ తెలిపారు. 3.50 లక్షల కుటుంబాలు జిల్లాలో ఉన్నాయన్నారు. అర్హులైన ఎస్టీలందరికీ జాబ్ కార్డులు జారీ చేయాలని, ఉపాధి హామీ పథకం ద్వారా అధికంగా పనులు కల్పించాలని తెలిపారు. అభివృద్ధి పనులు పారదర్శకంగా జరగాలన్నారు. యువతలో నైపుణ్యాలకు అభివృద్ధి కల్పించే దిశగా శిక్షణ ఇవ్వాలన్నారు. గృహాల నిర్మాణాలలో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన ఇళ్ల గురించి ఆరా తీశారు. సమగ్ర వివరాలు లేకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. అర్హులైన ఎస్సీ, ఎస్టీల గృహ నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలన్నారు. 1.38 లక్షల మరుగుదొడ్లు నిర్మిస్తున్నట్లు వివరించారు. ప్రతి ఇంటికి కొళాయి ద్వారా సురక్షితమైన తాగునీరు అందించాలని ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. జల జీవన్ మిషన్ కింద రూ.578 కోట్ల నిధులు మంజూరు కాగా 40 శాతానికి మించి పనులు చేయకపోవడం ఏమిటని ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులను ఆయన నిలదీశారు. పనులు చేసినప్పటికీ నిధులు విడుదల కాలేదని అధికారులు ఆయన దృష్టికి తెచ్చారు. నిలిచిన నిధులపై తక్షణమే నివేదిక ఇవ్వాలని ఆయన చెప్పారు. 1.50లక్షల కుటుంబాలకు రేషన్ కార్డుల ద్వారా నిత్యావసర సరుకులు అందిస్తున్నామన్నారు. పక్కదారి పట్టకుండా అధికారులు చర్యలు, పర్యవేక్షణ ఉండాలన్నారు. చిరు ఉద్యోగులు, కార్మికుల కొరకు బాపట్లలో ఈఎస్ఐ హాస్పిటల్ ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. 17వ లోక్ సభ నిధుల మంజూరు, వినియోగంపై అధికారులు సమగ్ర ప్రణాళిక రూపొందించాల న్నారు. గతంలో ఎంపీ ల్యాడ్స్ నిధుల వినియోగంపై విజిలెన్స్ విచారణ చేయిస్తామన్నారు. ముద్ర రుణాలు లక్షలకు మించి లబ్ధిదారులకు పంపిణీ చేయాలన్నారు. లక్ష్యాలు చేరుకోవడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేస్తే లక్ష్యాలు చేరుకోగలమని ఆయన వివరించారు. ప్రజలకు మేలు జరిగేలా చూడాలన్నారు. గ్రామాలలో సుస్థిర ఆస్తులు సమకూర్చడమే లక్ష్యంతో ప్రభుత్వం ఉపాధి హామీ పథకం నిధులను ఖర్చు చేస్తుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఉపాధి హామీ పనులపై గ్రామాలలో విస్తృతంగా అవగాహన కల్పించాల న్నారు. పీవీపాలెం మండలంలో పండ్ల మొక్కలు నాటి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. చట్టాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని, బాధ్యతతో విధులు నిర్వర్తించాల న్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారి సిహెచ్ సత్తిబాబు, ప్రకాశం జెడ్పి సీఈవో చిరంజీవి, గుంటూరు జడ్పీ సీఈవో జ్యోతిబసు, అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-టంగుటూరు : స్థానిక టంగుటూరు పంచాయతీ కార్యాలయంలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టంగుటూరు మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్ టంగుటూరు మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు హాజరయ్యారు.పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల సందర్భంగా టంగుటూరు గ్రామపంచాయతీలో ఓసి మరియు బీసీ కాలనీలలో అంతర్గత సిమెంట్ రోడ్డు డ్రైనేజీ కాలువలకు ఉపాధి హామీ నిధుల తో 50 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో డ్రామా అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి వెంకటస్వామి మాట్లాడుతూ 2014 ముందు ఉపాధి హామీ పథకం కరువు పని కూలి కోసమే అనే విధంగా ఉండేదని నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఉపాధి హామీ స్వభావాన్ని మార్చేసి పల్లెల అభివృద్ధికి కొత్త భాష్యం చెప్పారు అన్నారు. 2014 నుండి పల్లెల్లో జరిగిన ప్రతి అభివృద్ధి పనులలో సిమెంటు రోడ్ల నిర్మాణము లో ప్రతి ఉపాధి హామీ కూలికి భాగస్వామ్యం ఉందన్నారు. నేడు పల్లె పండుగ సందర్భంగా టంగుటూరు పంచాయతీకి అంతర్గత సిమెంట్ రోడ్లు డ్రైన్ కాలువల నిమిత్తం 50 లక్షల రూపాయలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేశాయని అన్నారు. మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి నిలిపారని అన్నారు. గత ఐదు సంవత్సరాలలో పంచాయతీలను నిధులు ఇవ్వకుండా వచ్చిన నిధులను దారి మళ్లిస్తూ పంచాయితీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని అన్నారు. 2014-19 కాలంలో పంచాయతీలలో పనులు చేసిన గుత్తిదారులకు వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలు ఇబ్బందులకు గురిచేసిందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విషయంలో ఎలాంటి అలసత్వం లేకుండా పనులు పూర్తయిన వెంటనే బిల్లులు మంజూరు అయ్యేలాగా సాంకేతికపరంగా అడ్డంకులను సైతం తొలగించారని అన్నారు. పల్లెలు ప్రగతి సాధిస్తేనే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టంగుటూరి ఎంపీడీవో దేవసేన కుమారి, టంగుటూరు డిప్యూటీ తహసిల్దార్ శ్రీనాథ్, ఏపీఓ సుభాషిని, ఏపీఎం సుబ్బారావు, పంచాయతీ ఈవో హరిబాబు, కామని విజయ్ కుమార్, బెజవాడ వెంకటేశ్వర్లు మక్కెన కోటేశ్వరరావు జక్కుల శ్రీను పాల్గొన్నారు.

మాగాణికి అపార నష్టం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో కురిసిన వర్షాలకు వరదలు వచ్చి మాగాణి భూములు మునిచెత్తాయి దాంతో వారంరోజుల నుండి నీటిలోనే ఉన్నాయి దాంతో వేసిన పంటలన్ని పూర్తిగా కుళ్ళిపోయి దెబ్బతిన్నాయి దాదాపు కొమ్మమూరు కాలువ కొత్తకాలువ పరిదిలో షుమారు 1500ఎకరాల్లో నాట్లు వేసారు ఎకరానికి ఈపాటికే 25వేల రూపాయలు పెట్టుబడి అయ్యిందని రైతులు తెలిపారు పెట్టిన పెట్టుబడి ఒక్క రూపాయి కూడ తిరిగిరాదని రైతులు ఆవేదన వ్యక్తం చేసారు దాంతో పాటు కొత్తకాలువకు నాలుగు చోట్ల పెద్ద పెద్ద గండ్లు పడ్డాయి దాంతో ఆవరదనీరు ప్రక్కనే ఉన్న మురుగుకాలువ పూడికతో ఉండి వరదనీరు పోయే మార్గం లేక ఆవరదనీరు అంతా పొలాలపై ప్రవహించిందని తెలిపారు పడినగండ్లు వెంటనే పూడ్చక పోతే తిరిగి మరలా నాట్లువేసే పరిస్థితి లేదన్నారు. ఈనేపధ్యంలో మిర్చి పంట కూడ బయట పడినప్పటికీ నేలఆరితేగాని వాటిపరిస్థితి అర్ధం కాదని రైతులు అంటున్నారు మరలా అల్పపీడనం ఉందని చెప్పడంతో రైతులు అవికూడ దెబ్బ తింటాయని ఆందోళన చెందుతున్నారు ఈనేపథ్యంలో శనివారం ఉప్పుగుండూరులో కొత్తకాలువ పరిదిలో దెబ్బ తిన్న మాగాణి భూములను కాలువలకు పడిన గండ్లను రైతుసంఘం,కౌలురైతు సంఘాల నాయకులు రైతులతో కలిసి పరిశీలించారు.